## కథ
# ప్రేమంటే...
## -ప్రసాద్ రావు

**91 జూన్ 20:**

కొత్తగా కాలేజీలో చేరిన పన్నీకి, ఉషాకు కాలేజీ దగ్గర పరిచయం ఏర్పడింది. ఇద్దరూ ఒకే క్లాస్ కావడంతో మాటి మాటికి వారి చూపులు మాట్లాడుకుంటున్నాయి. పెదవులు ఫ్రెండ్లీగా స్మైల్ ఇచ్చుకుంటున్నాయి. ఇలా నవ్వులతో రువ్వుకుంటున్న వారి ఇద్దరి హృదయాలు స్నేహ మాధుర్యాని కోరుకున్నాయి.

అలా రెండు మూడు వారాల తర్వాత వారిద్దరి మధ్య గాఢ స్నేహమేర్పడింది.

**సెప్టెంబర్ 10:**

వారి స్నేహంలో కొత్తదనం వచ్చిన రోజు. వారి స్నేహం మరో రూపు దాల్చడానికి ఓ చిన్న సంఘటన జరిగింది. వాళ్ళ కాలేజీలో వున్న ఆకతాయి పిల్లలు వారి స్నేహాన్ని కూడా ఆనవాయితీ ప్రకారం వీరిద్దరి సాన్నిహిత్యాన్ని చూసి, ముచ్చటపడి కాలేజీ గోడలపై వీళ్లను ప్రేమ



పావురాలుగా పబ్లిసిటీ ఇచ్చి వారికి చిన్న హెల్ప్ చేశారు. అది చూసిన పన్నీ, ఉషాలకు ఒకరిపై ఒకరికి వున్న మమకారాలు, ప్రేమకారాలు బయట పడి ప్రేమికుల్లా మారి ప్రేమించుకోవడం మొదలుపెట్టి, మాటలు ఉసులు బాసలు, చెప్పలేని చెప్పుకోలేని అనురాగాలు ప్రేమలేఖల్లో కురిపించుకోవడం మొదలెట్టి వీర ప్రేమికుల్లా విజృంభించారు.

అయినా వారిద్దరి ప్రేమానుబంధం మనసులోనే కాని శరీరాల వరకు రాలేదు సుమా!

**డిసెంబర్ 31 రాత్రి:**

వారిద్దరూ ఏకాంతంగా రాత్రంతా గడిపే అవకాశమొచ్చింది. స్కూటర్ తో రోడ్లన్ని తిరిగారు. వెన్నెల్లో కబుర్లు చెప్పుకుందామని ప్రయత్నించారు. మంచు వారిద్దరికి అడ్డంకి కావడంతో రూము వేరుకున్నారు. అది అతని రూము. సింగిల్ రూమ్. మంచి చలికాలం. మంచి వయసులో వున్నారు. ఏకాంతం. అందునా మనసిచ్చి పుచ్చుకున్నవారు. రూమ్ లో ఒకే మంచం ఉండడం కారణంగా ఇద్దరూ దానిపైనే పడుకున్నారు. ఆమె ఏమి అభ్యంతరం చెప్పలేదు. అతను ఆ ప్రక్కకు తిరిగి పడుకున్నాడు. ఈమె ఈ ప్రక్కకు తిరిగి పడుకుంది.

ఇద్దరిలోనూ ఒకటే ఆలోచన పడుచు పరువం, యవ్వనం. రక్తం ఊరకలేస్తుంది. ఏదో తెలియని మత్తు. ఏదో కావాలని, ఏదో అయిపోవాలని.

క్షణాలు, నిమిషాలు మెల్లగా దొర్లుతున్నాయి. కాని ఎవరూ ఏమి కదలకుండా ఎవరి ఆలోచన్లలో వాళ్ళున్నారు.

ఆమె అనుకుంటూ వుంది. ఎప్పుడు మీద చేయి వేస్తాడా అతుక్కుపోయి అతని బహువుల్లో ఒదిగి పోదామా అని.

అతను ఆలోచిస్తున్నాడు. ఉషా నా ప్రేయసి. ఇన్ని రోజులు ఆమె దగ్గర నేను చెడుగా ప్రవర్తించలేదు. మాది పవిత్రమైన ప్రేమ. క్షణకాలం ఆవేశం కొరకు తొందరపడి చెయ్యి వేస్తే ఉషా ఏమయినా అంటే అభిమానం దెబ్బతినదూ. ఛ! ఆ ఆలోచనలు రాకూడదు. నిగ్రహించుకొని నిద్రలోకి జారుకోవాలి. మా పవిత్ర ప్రేమ అపవిత్రం కాకూడదు అనుకుంటూ అతనిలోని ఆవేశాన్ని అణుచుకుంటూ యవ్వనంతో మిస మిసలాడుతూ దోర జామ పండులా. చేయి కదిపితే తగిలేంత దూరంలో ఆమె వుంది. అయినా శరీరంలో వేడి నరాలను చిట్లగొడుతున్నా అలాగే కంట్రోల్ వేసుకుంటూ నిద్రలోకి జారి పోవడానికి ప్రయత్నించాడు. కేవలం తనకు ప్రేమ మీద వున్న గౌరవంతో ప్రేమ విలువ తెలుసు కాబట్టి. ఆమె అతని కదలిక కోసం ఊపిరి బిగపట్టి ఎదురు చూస్తూ అతని గురించి ఆలోచించింది. అయినా తెల్లవారే వరకు ఆమె ఆశతోనే వుంది. కాని తను ఊహించినట్లు జరుగలేదు.

తెల్లవారింది. న్యూ యియర్ గ్రీటింగ్స్ చెప్పుకున్నారు. ఆమె తన ఇంటికి వెళ్ళి పోయింది.

**92 జనవరి 2:**

అతనికో ఉత్తరం వచ్చింది. అది చూడంగానే తెలిసింది ఆమె నుండే అని.

పన్నీ!

నేను నిన్ను ప్రేమించి మోసపోయాను. ఏ ఆడపిల్ల అయినా మగవాణ్ణి ప్రేమించాలనుకుంటుంది. కాని నేను మొగవాణ్ణి ప్రేమించానని మోసపోయాను. అందమైన ఆడపిల్ల ప్రక్కలో వుంటే కనీసం చెయ్యి వెయ్యడం కూడా రాని దద్దమ్మను ప్రేమించానని నిన్ననే తెలుసుకున్నాను. వట్టి మాటలు, బజార్ల వెంబడి తిరుగుళ్ళు, పార్కుల్లో కూర్చోడాలు, ప్రేమలేఖలు రాసుకోవడాలు ఇవే కాదు ప్రేమంటే అవకాశాన్ని, సమయాన్ని బట్టి అన్నీ వుండాలి. ఏ ఆడపిల్లయినా ఉత్త ప్రేమనే కోరుకోదు. మగవాడి మగతనం కూడా కోరుకుంటుంది. మగతనం ఉన్న మగవాడ్ని ప్రేమించితేనే సాటిస్ఫై కాగలము అన్నది నా అభిప్రాయం. నీపై నాకా నమ్మకం నిన్ననే పోయింది. నేను మరో మగతనం వున్న మగాణ్ణి వెతుక్కుంటున్నాను. ఇలా రాస్తున్నానంటే అర్థం చేసుకో! నాపై ఆశలు పెట్టుకోవద్దు.

బై
ఉషా.



అలాగే చూస్తూ వుండండి. అందాజ్ అప్నా అప్నా చిత్రం సూపర్ హిట్ అవుతుంది. ఈ చిత్ర విజయం నన్ను మరింత ఎత్తుకు తీసుకు వెళుతుంది. ఇది ఎంత హిట్టవుతుందంటే షోలే చిత్రం కన్నా పెద్దహిట్ అవుతుంది.

— సల్మాన్ ఖాన్.